ప్రయాణం.. ప్రాణ సంకటం

- ఇరుకు రోడ్లతో తరచూ వాహన ప్రమాదాలు
- ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు



నాంపల్లి వద్ద ప్రమాకరంగా మూడు రహదారుల చౌరస్తా

వేములవాడఅర్బన్: ఇరుకు రోడ్లతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. రోజు రోజుకు వాహనాలు పెరగడంతో మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళ ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు పట్టించుకుని ఇరుకు డబుల్ రోడ్లను ఫోర్‌వేగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు ప్రతినిత్యం ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడం జరుగుతుంది. కరీంనగర్ వైపు నుంచి వచ్చే వాహనలు నాంపల్లి మీదుగా వేములవాడకు వస్తుంటాయి. అందుకు ఈ రహదారి ఎప్పుడు రద్దీగా ఉంటుంది. దాంతో వేములవాడ- తిప్పాపూర్ నుంచి నాంపల్లి పోచమ్మ వరకు రెండు వరుసల రహదారి ఏర్పాటు చేశారు. నాంపల్లి ఊరులో మాత్రం డబుల్ రోడ్డు అలాగే ఉండటంతో ఇరుకుగా మారింది. అలాగే నాంపల్లి ఊరులో నుంచి సిరిసిల్ల- కరీంనగర్ రోడ్డు వరకు నాలుగు చోట్ల ప్రమాదకరమైన మూలమలుపులు ఉన్నాయి. దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిని కూడా రెండు వరుసలు చేస్తే మూలమలుపుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు. అధికారులు పట్టించుకుని మూలమలుపుల వద్ద రెండు వరుసల రహదారి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా చౌరస్తా

నాంపల్లి గ్రామపంచాయతీ కమాన్ వద్ద మూడు రహదారులు వేములవాడ-సిరిసిల్ల-కరీంనగర్ చౌరస్తా ఉంది. ఈ చౌరస్తా ప్రమాదకరంగా ఉంది. కరీంనగర్ నుంచి వేములవాడకు వస్తున్న వాహనాలు సడన్‌గా తిరగడంతో వేములవాడ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న వాహనాలు ఎదురెదుగా పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ చౌరస్తా వద్ద ఏ రూట్ వాహనాలు ఆ రూట్‌లో వెళ్లేలా ఏర్పాటు చేయాలి. అలాగే చౌరస్తా మధ్యలో వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీంతో ఎటు వెళ్లే వాహనాలు అటు తిరిగి వెళ్తాయని అంటున్నారు. అధికారులు పట్టించుకుని వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేస్తే ఈ చౌరస్తా ప్రాంతం ఆహ్లాదకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రెండు వరుసల రహదారి చేయాలి



వేములవాడ తిప్పాపూర్ నుంచి నాంపల్లి రహదారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. నాంపల్లి ఊరులోకి వచ్చినంక రహదారి ఇరుకుగా ఉంది. అలాగే మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు పట్టించుకుని ఈ రహదారిని రెండు వరుసల రహదారి చేస్తే ప్రమాదాలు నియంత్రించవచ్చు.

– నాంపల్లి అఖిల్, సంకెపల్లి

వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేయాలి



నాంపల్లి పాత గ్రామపంచాయతీ కమాన్ వద్ద మూడు వరుసల రహదారి చౌరస్తా ప్రమాదకరంగా ఉంది. వాహనాలు ఎటు వస్తాయో, ఎటూ వెళ్తాయో తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ చౌరస్తా మధ్యలో వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేస్తే ఆహ్లాదకరంగా ఉంటుంది. అలాగే ఎటువైపు వెళ్లే వాహనాలు అటు తిరిగి వెళ్తాయి.

– చిర్రం శ్రీనివాస్ నాంపల్లి

క్లుప్తంగా

కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట: ఆర్టీసీ సిరిసిల్ల డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేటలో సోమవారం కార్గో కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. స్థానికంగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 7 నుంచి పార్సిల్లను బుక్ చేసుకోవచ్చొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు, ఎస్ఎస్ గౌడ్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా ఏర్పాట్ల పరిశీలన



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

కోనరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ జక్కని నరేందర్ సోమవారం పరిశీలించారు. పాఠశాలలో ఉన్న బెంచీల వివరాలు, పరీక్షలు రాసే విద్యార్థుల వివరాలను తనిఖీ చేశారు. కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 205 మంది అదే కళాశాల విద్యార్థులు, మరిమండ్ల ఏకలవ్య గురుకులం విద్యార్థులు 109 మంది, కోనరావుపేటలోని మోడల్ స్కూల్ విద్యార్థులు 156 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ భూమేశ్, అధ్యాపకులు ఉన్నారు.

పుస్తెమట్టెల వితరణ



పుస్తెమెట్టెలు అందజేస్తున్న శ్రీనివాస్‌నేత

ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట: పేద ఆడపడుచుల వివాహాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్‌నేత పుస్తెమెట్టెలు, చీరలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన గురుగుల వజ్రవ్వ, శ్రీనివాస్‌ల కూతురు హరితకు, మొర్రాయిపల్లెకు చెందిన పల్లె లక్ష్మి ఎల్లయ్యల కూతురు కవితకు, చిప్పలపల్లికి చెందిన కొసుగొండ జోగయ్య, రేణుక కూతురు అనూష ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామానికి చెందిన గుడూరి నర్సింలు అనే మేస్త్రీ కూతురు వివాహానికి వివాహలకు పుస్తె, మెట్టెలు, గాజులు, పట్టు చీరలను అందించారు. బీజేపీ నాయకులు కోల కృష్ణ, కిట్టు, రాకేశ్, ప్రశాంత్, సంజీవ్, బాల్‌రెడ్డి, కార్తీక్, మల్లేశం, ప్రభాకర్‌రెడ్డి, బాబు, గుండాటి వెంకట్‌రెడ్డి, సాయి, బొమ్మిడి స్వామి, అంజనేయులు పాల్గొన్నారు.

కల్యాణం.. వైభోగం



ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం బందనకల్‌లో చౌడలమ్మ ఆలయంలో ప్రతిష్టాపన మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన పెద్దపట్నంతో మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలలో చౌడలమ్మ, దేశపతిరాజుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. సాయంత్రం మండపై గావుపట్టడం ఆకట్టుకుంది. భక్తులకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, సర్పంచ్ వెంకటేశ్వరి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ కార్తీక్‌రెడ్డి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చిత్రకథ



ఇదేనా స్వచ్ఛభారత్ అంటే..?

వేములవాడరూరల్: స్వచ్ఛభారత్ పేరుతో ప్రభుత్వం కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పదే పదే చెబుతున్నా అధికారులు పెడచెవిన పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు నిదర్శనమే వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఒక్క గదిలో ఆఫీస్ రికార్డులతో పాటు ఇతర చెత్తాచెదారం నిండి ఉంది. విలువైన దస్త్రాలు ఉన్న ఈ గదిలో ఇంత చెత్తాచెదారం ఉన్నా అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికే అద్దం పడుతోంది.

పెద్దయ్య దేవుని బొట్టు ఊరేగింపు



పోచమ్మ దేవతకు మొక్కుతున్న భక్తులు

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ రైతులు సోమవారం పెద్దయ్య దేవుని బొట్టు ఊరేగింపు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం గ్రామానికి చెందిన పలువురు రైతులు వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆదిలాబాద్ జిల్లా దండెపల్లి పెద్దయ్య గుట్ట వద్ద కోయ దొరల నుంచి బొట్టు తీసుకువస్తారు. బొట్టు తీసుకువచ్చిన అనంతరం గ్రామంలో రైతులు ఊరేగింపు నిర్వహించి పోచమ్మ, ఎల్లమ్మ, బొడ్రాయి, దుర్గమ్మ తదితర గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. కోయ దొరల వద్ద నుంచి తెచ్చిన పెద్దయ్యదేవుని బొట్టును, మక్క గట్క, తీర్థం రైతులకు అందజేస్తారు. రైతులు తీర్థం తీసుకుని తమ చేలలో చల్లుతారు. మక్క గట్కను గుడ్డలో కట్టి చేలలో కొయ్యకు పాతుతారు. ఇలా చేస్తే వడగళ్లు పడకుండా పంటలు సమృద్ధిగా పండుతాయని రైతుల నమ్మకం.

ఘనంగా మొల్లమాంబ జయంతి



కేక్ కట్ చేస్తున్న కుమ్మరి సంఘం సభ్యులు

వీర్నపల్లి: వాల్మీకి రచించిన రామాయణాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో అనువదించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని శాలివాహన యూత్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మండల శాలివాహన ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కుమ్మరి ఆడపడుచు మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు నారాయణ, సభ్యులు రాజేశం, ఎల్లం, రాజు, శంకరయ్య, ముత్తయ్య, లచ్చయ్య, లింబాద్రి, మహిళ సభ్యులు అరుణ. రమణ, శంకరవ్వ, యూత్ సభ్యులు సతీశ్, రాకేశ్, ప్రశాంత్, అక్షయ్, శ్రావణ్ పాల్గొన్నారు,

కంటివెలుగు శిబిరం ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఉచిత కంటివెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ బూర్గుల నందయ్య సోమవారం ప్రారంభించారు. ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కొనుకటి నాగయ్య, కొదురుపాక పీహెచ్‌సీ వైద్యాధికారి రేణు ప్రియాంక, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ నల్లాల బాలరాజు, ఉపసర్పంచ్ మేడిద మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్ అన్సారీ, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది



పౌష్టికాహారం పోటీలో పాల్గొన్న మహిళలు

వేములవాడ: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలు, మెహిందీ పోటీలు, పౌష్టికాహారం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్సారీ, కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు ప్రొసీడింగ్స్ పంపిణీ



ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న ప్రజాప్రతినిధులు

గంభీరావుపేట: స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాల వడ్డీకి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను ఎంపీపీ వంగ కరుణ సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి 90 సంఘాలకు రూ. 18.67 లక్షల రుణాల వడ్డీ విడుదలైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ రాజనర్సు, బ్యాంకు మేనేజర్లు సతీష్, రఘు, ఏపీఎం సుదర్శన్, సీసీ బాబు, వీవోఏలు రజిత, నవీన, వాణి, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు చంద్రకళ, స్వరూప, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ముస్తాబాద్: మండలంలోని వెంకట్రావుపల్లెలో పంట పొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సోమవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, ఏఈ మహేశ్, సెస్ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, కనుకయ్య, పద్మ, శేఖర్, పర్శరాములు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్



సిరిసిల్లకల్చరల్: నూతనంగా ప్రారంభం కానున్న జిల్లా వైద్య కళాశాలకు నియమితులైన ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ సోమవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అభినందించిన కలెక్టర్ అనురాగ్ జయంతి మెడికల్ కాలేజ్ సమర్థనిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

రుణమాఫీ రూ.లక్ష చేయాలి

ఇల్లంతకుంట: గత ఎన్నికల్లో రైతు రుణమాఫీ లక్ష చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి ఇప్పుడు రూ.90 వేలకే మాఫీ చేస్తామని మాట్లాడటం సరికాదని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బత్తిని స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం లక్ష రుణమాఫీ చేయాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వీడ్కోలు

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం బండి ఉపేందర్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా గాజుల ప్రతాప్, ఎస్ఎంసీ చైర్మన్ మాధవి హాజరయ్యారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

కోనరావుపేట: మండలం మరిమడ్లలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి గ్రామానికి చెందిన కడకుంట్ల మమత రఘువర్దన్ రూ.20,116 నగదును సర్పంచ్ మాట్ల అశోక్‌కు సోమవారం అందజేశారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై అభిలాష్

బోయినపల్లి: సమాజంలో అందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు. మండలంలోని విలాసాగర్ హైస్కూల్ విద్యార్థులతో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ఎం.రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందజేత



గైడ్స్ అందజేస్తున్న ఎంఐఎం ప్రతినిధులు

వేములవాడఅర్బన్: స్థానిక ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ఆల్ ఇన్ వన్ గైడ్‌లను సోమవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా పేద విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉండాలనే సంకల్పంతో ఈ ఆల్‌ఇన్‌వన్ గైడ్లను అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 204 మైనార్టీ గురుకులాలు ఏర్పాటు అయ్యాయన్నారు. దాంతో ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్యా అందుతోందన్నారు. కార్యక్రమంలో బర్కత్ అలీ, ఖైరాత్ అలీ, ముస్తఫా, ఆక్రమ్, అంజద్, రసూల్, అతీఖ్, బషీర్, ఇమాం ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామస్తులు

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణం మహాలింగేశ్వర గార్డెన్‌లో రాష్ట్ర స్థాయి ఓపెన్ టు అల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం నిర్వహించారు. అందులో భాగంగా నాంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గెలుపొంది వివిధ బాగాలలో పతకాలను సాధించారు. ఈ సందర్భంగా నాంపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు కలిసి ఓకినోవా మాస్టర్ రాజు, పతకాలను సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సల్మాన్‌రెడ్డి, జడల శ్రీనివాస్, నీలం శేఖర్, సత్తయ్య, నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ బండ మల్లేశంయాదవ్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, ఎంపీటీసీలు తిరుపతి, సర్పంచులు సుద్దాల లచ్చయ్య, మల్లారం తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ఏఎంసీ వైస్‌చైర్మన్ బాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు

ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన దొడ్ల దేవరాజు రూ.22 వేలు, చింతకింది మణెమ్మ రూ.30 వేలు, కీసరి సరోజన' రూ.13 వేలు ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా సోమవారం వైస్‌ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్ బాధితులకు అందజేశారు.